


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


క్రికెట్ కోసం చనిపోవాలనుకున్నా




సంపుటి : 14 సంచిక : 101 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 09-04-2026 పేజీలు :12 వెల :03/-





# సోషల్ మీడియా నియంత్రణపై మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయాలు



అమరావతి, ఏప్రిల్ 9: మారుతున్న కాలంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. దాని దుష్ప్రభావాల నుంచి భావి తరాలను కాపాడుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. నేటి సమాజం.. సర్వం సోషల్ మీడియా మయం. మారుతున్న కాలంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. దాని దుష్ప్రభావాల నుంచి భావి తరాలను కాపాడుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ బాధ్యత ప్రభుత్వంపైనా ఉందని నారా లోకేశ్ స్పష్టం చేశారు. పిల్లల డిజిటల్ భద్రత, మహిళల గౌరవంపై మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'పిల్లల మానసిక వికాసం దెబ్బతినకుండా ఉండేందుకు సోషల్ మీడియాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి. 13 నుంచి 16 ఏళ్ల వయసు పిల్లలకు కేవలం వారి ఎదుగుదలకు, విద్యకు ఉపయోగపడే కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండేలా విధివిధానాలను రూపొందించాలి. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని విద్వేషాలను చిమ్మేవారిని ఉపేక్షించేది లేదు. మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించినా, అశ్లీల లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాలు, అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న డిజిటల్ సేఫ్టీ చట్టాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ విధానాన్ని అమలు చేయాలి. పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరం చేయడం ఇప్పుడు అనివార్యం. వారి సృజనాత్మకతను కాపాడుతూనే, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని అన్నారు.

## యుద్ధానికి బ్రేక్ -మార్కెట్‌కు జోష్



పశ్చిమాసియాలో యుద్ధ సైరన్ ఆగింది.. దలాల్ స్ట్రీట్‌లో బుల్ బాజా మోగింది. యుద్ధాన్ని రెండు వారాలపాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా–ఇరాన్ ప్రకటించడం, దీంతో ముడి చమురు ధర భారీగా తగ్గడంతో. సెన్సెక్స్ 2,946 పాయింట్లు అప్ పశ్చిమాసియాలో యుద్ధ సైరన్ ఆగింది.. దలాల్ స్ట్రీట్‌లో బుల్ బాజా మోగింది. యుద్ధాన్ని రెండు వారాలపాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా–ఇరాన్ ప్రకటించడం, దీంతో ముడి చమురు ధర భారీగా తగ్గడంతో భారత్ సహా ప్రపంచ స్టాక్ మార్కెట్ వర్గాల్లో ఉత్సాహం ఉరకలేసింది. ద్రవ్యోల్బణం మళ్లీ పెరగవచ్చన్న ఆందోళనల నేపథ్యంలోనూ ఆర్‌బీఐ రెపో రేటును పెంచకపోవడం, రూపాయి బలోపేతం వంటి అంశాలు మన మార్కెట్లో ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మరింత మెరుగుపరిచింది. ఇన్వెస్టర్లు ఇంధనం, విమానయానం, బ్యాంకింగ్ సహా అన్ని పోటెత్తించడంతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు రివ్వున ఎగిశాయి. బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 3,018.96 పాయింట్లు (4 శాతం) పెరిగి 77,635.54 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 2,946.32 పాయింట్ల (3.95 శాతం) వృద్ధితో 77,562.90 వద్ద స్థిరపడింది.

## శబరిమల ప్రవేశంపై సుప్రీంకోర్టులో వాదనలు

- మత విశ్వాసాల అంశమని కేంద్రం అభిప్రాయం
- మహిళల ప్రవేశ ఆంక్షలపై కేంద్రం సమర్థన
- పురుషులకూ కొన్ని ఆలయాల్లో పరిమితులు ఉన్నాయని వాదన
- మత ఆచారాలపై నిర్ణయాధికారం కోర్టుకుందా అనే చర్చ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 09 శబరిమల ఆలయంలో 10 నుంచి 50 ఏళ్ల మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షల విషయంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో తన వాదనలు కొనసాగించింది. ఇది మత విశ్వాసాలకు సంబంధించిన అంశమని, సంప్రదాయాల ప్రాతిపదికన చూడాలని కేంద్రం అభిప్రాయపడింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశంపై విచారణ కొనసాగిస్తోంది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ వాదనలు వినిపించారు.

## అచ్చెన్నాయుడి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్సీ బొత్స



విశాఖపట్నం, ఏప్రిల్ 09: వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు దిగజారి మాట్లాడుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఖండించడానికి తాను మీడియా ముందుకు రాలేదన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయని బొత్స అభివర్ణించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తనకు మధ్య ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు.

## ఆర్‌యూ రిజిస్ట్రార్‌కు ఏపీ హైకోర్టు షాక్



కర్నూలు: రాయలసీమ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. వాయిదాలకు గైర్హాజరు కావడంపై ధర్మాసనం ఆగ్రహించింది. ఈ మేరకు బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. గతంలో యూనివర్శిటీ విధుల నుంచి తమను తొలగించడంపై ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

## ఇందిర శక్తి భవన నిర్మాణం వేగవంతం చేయాలి



గద్వాల, ఏప్రిల్ 09

గద్వాల శివారులో రూ.5.7 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇందిర మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ భవనం ప్రారంభమైన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు, ఇది కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతకు ఈ భవనం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. భవనంలో నిర్మిస్తున్న డార్మెటరీ హాల్స్, ఓపెన్ డైనింగ్, కిచెన్ తదితర గదులను పరిశీలించి పనుల నాణ్యతపై సూచనలు ఇచ్చారు. ప్రతి నిర్మాణ దశలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఫర్నిచర్ అధికారులను ఆదేశించారు.

## లెబనాన్‌తో చర్చలు -ఇజ్రాయెల్ ప్రధాని కీలక ప్రకటన



లెబనాన్‌తో వీలైనంత త్వరగా శాంతి చర్చలు ప్రారంభించాలని తమ అధికార యంత్రాంగాన్ని ఆదేశించినట్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తాజాగా తెలిపారు. గల్ఫ్‌లో శాంతిస్థాపనపై ఆశలు చిగురించేలా ఇజ్రాయెల్ తాజాగా కీలక ప్రకటన చేసింది. లెబనాన్‌తో శాంతి చర్చలు ప్రారంభించమని తమ అధికార యంత్రాంగాన్ని ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తాజాగా తెలిపారు. బుధవారం లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన భారీ దాడుల్లో 200 పైచిలుకు మంది మరణించారు. ఈ దాడులపై ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైన నేపథ్యంలో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తప్పవన్న భయాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో శాంతి చర్చల దిశగా ఇజ్రాయెల్ ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు.

## జూన్ 19న దోహా డైమండ్ లీగ్



దోహా: భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా సహా అత్యుత్తమ అథ్లెట్లు పోటీపడే ఈ సీజన్ ఆరంభ డైమండ్ లీగ్ పోటీల షెడ్యూల్ మారింది. షెడ్యూల్ ప్రకారం తొలుత ఈ లీగ్ దోహా వేదికగా మే 8న జరగాలి. అయితే, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దోహా డైమండ్ లీగ్‌ను జూన్ 19వ తేదీకి రీషెడ్యూల్ చేసినట్టు నిర్వాహకులు బుధవారం ప్రకటించారు. ఇది కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతకు ఈ భవనం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. భవనంలో నిర్మిస్తున్న డార్మెటరీ హాల్స్, ఓపెన్ డైనింగ్, కిచెన్ తదితర గదులను పరిశీలించి పనుల నాణ్యతపై సూచనలు ఇచ్చారు. ప్రతి నిర్మాణ దశలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. నీరజ్ గతేడాది ఇక్కడే 90 మీటర్ల మార్క్‌ను అధిగమించిన సంగతి తెలిసిందే.

# ఎమ్మెల్యే చొరవతో పుష్కలంగా కేసీ లో ప్రవహించిన నీళ్లు

**రబీలో పండిన వరి పంట రైతుల కన్నుల్లో ఆనందం**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతాభినందనలు తెలిపిన రైతులు**



**పల్లె వెలుగు ఏప్రిల్ 9 :**

దొర్నిపాడుమండలంలోని రైతులు రబీలో సాగుచేసిన వరి పంటకు ఎమ్మెల్యే భూమా అఖిల చొరవతో కేసిలో నీరు మార్చి చివరి వరకే కాకుండా ఏప్రిల్ వరకు నీళ్లు ప్రవహిస్తుండడంతో సాగు చేసిన వరి పంట బాగా పండింది, రైతుల కండ్లల్లో ఆనందం వెల్లి విరిసింది దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు కృతజ్ఞతలు తెలిపారు, రబీ లో సాగుచేసినవరి పంటకు కేసీకినీరు అందిస్తానుఅని ఇచ్చిన మాట నెరవేర్చినయమ్ యల్ ఎ భూమా అఖిల ప్రియకు రైతులు. ధన్యవాదములు తెలిపారు కేసీ ఈఈ రవీంద్రమాట్లాడుతూ. కేసీ చివరిభూములకు రబీ లో నీరు అందివడంసవాలుతో కుడు కున్న పని అన్నారు,కేసీ డిస్టబుటరీ అధ్యక్షులుబబ్బూరివెంకట స్వామి. ఎరువ ప్రసాద్ రెడ్డి లతో కలిసి ముచ్చు మర్రి లిఫ్ట్. నుండి సంత జూటూరుపికప్ వరకు. కాలువప్రవాహాన్ని పర్య వేక్షణ చేసుకుంటూ చివరి భూముల కునీరు అందించిన కేసీ. జజు. కబీర్ భాష కృషిఅభినందనీయమన్నారు కేసీ నీటి కష్టాలు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లిరబీ కి సాగు నీరు అందించడానికి ఎమ్మెల్యేకృషి చేశారన్నారు ,అనంతరం కేసీ డిస్టబుటరీ అధ్యక్షులు. బొబ్బురి వెంకట స్వామి.ఎరువ ప్రసాద్ రెడ్డిలు కొత్తపల్లి సురేంద్ర సిద్ధి నారాయణ లు మాట్లాడుతూరబీ లో ఆరు తడి పంటలు సాగు చేసుకోవాలనిగత3నెలలక్రింద,సాగునీటి సంఘం సమావేశంలో. చర్చించుకున్నామన్నారు, కానీ అప్పటికే .రైతులువరి నార్లు పోసుకొనినీళ్లు రావని ఆందోళన చెందారు, ఎంఎల్ఏ స్పందించి ఎలాగైనా చివరి ఆయకట్టుభూములకు సాగునీరు అందిస్తాను ఆందోళన చెంద వద్దు అని రైతులకు భరోసా ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి.రైతుల సాగు నీటి కష్టాలు తీసుకోని వెళ్లికేసీ కి సాగు నీరుసాధించి ఏప్రిల్ 10ఈ రోజు వరకు కేసీ కాలువ లో జలపాతంలానీళ్లు వస్తున్నాయి అంటే ఆ ఘనత. యమ్ యల్ ఎ కుచెందుతుంది అన్నారు.రైతుల పక్షాన యమ్ యల్ఎ,కు ధన్యవాదములు తెలిపారు తూముల వారీగా నీటి ప్రవాహాన్ని పర్యవేక్షించిరైతులకు సాగు అందించడం లో కృషి చేసిన జజు కబీర్ బాషా,ఇవకేసీ సిబ్బందికి ధన్య వాదములు తెలిపారు,రైతు పక్ష పాతిగాపేరు నిలుపుకున్న భూమా అఖిల ప్రియకు ధన్య వాదములు తెలిపారుఈ కార్యక్రమం లో కేసీ డిస్టబుటరీ ఉపాధ్యక్షుడు. లింగుట్ల వెంకట నాయుడు టీడీపీ నాయకులు సిద్ధి నారాయణ, నరేద్దుల మహేశ్వర్ రెడ్డి, పుల్లయ్య ,బాబయ్య, రైతులు కాకనూరుమనోహర్ రెడ్డి శాంతారావు, తదిత రైతులు పాల్గొన్నారు,

## బండి ఆత్మకూరులో ఆయుర్వేద వైద్య శిబిరం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 9:**



బండి ఆత్మకూరు లోని కొత్తకొట్టాల కాలనీలో గురువారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయుర్వేద వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గర్భవతులు బాలింతలు పిల్లలకు వైద్య చికిత్సలు చే శామని వైద్యాధికారి తెలిపారు. రక్తహీనతో బాధపడుతున్న వారికి చవన్ ప్రాస్ సిరప్ అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు. ఆర్థరైటిస్, గ్యాస్ ట్రబుల్, న్యూరో సమస్యలతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పోషకాహారం లోపం కారణంగా రక్తహీనత ఏర్పడుతుందని, తీవ్రమైన అలసట తలనొప్పి కళ్ళు తిరగడం వల్లే వేగంగా కొట్టుకోవడం ఊపిరి సరిగా ఆడక పోవడంతో పాటు చర్మం కూడా తెల్లబడుతుందని అన్నారు. రక్తం తక్కువ అయితే గర్భవతులకు ప్రమాదకరమైన పరిస్థితులు నిలబడ్డాయని పేర్కొన్నారు. రక్త పెరుగుదలకు ఆకుకూరలు పప్పు ధాన్యాలను విరివిగ తీసుకోవాలని అన్నారు. గర్భవతి అయిన ఓ మహిళను పరిశీలిస్తే, హిమగ్లోబి యన్ 14 శాతం ఉండాల్సి ఉండగా ఆమెకు 7 గ్రాములు మాత్రమే ఉందని తెలిసిందన్నారు. పైగా మహిళలకు ఇదివరకే ముగ్గురు సంతానం కలిగారని, ప్రస్తుతం కూడా గర్భవతిగా ఉండటంతో ఆమె రక్తహీనతతో బాధపడుతుందని తేలిందని అన్నారు. ఆమెను పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగింది అని వైద్యాధికారి నాగరాజు వివరించారు.

# అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 9 :**

శక్తి యాప్ గురించి విద్యార్థినిలలో అవగాహన కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తూ ఉంది. ఈ విషయంలో జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఉన్నారు. నేరస్తుల పట్ల, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మెత్తగా హెచ్చరికలు జారీ చేస్తూ ఉన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ షోరాన్, అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు పోలీసులు సదస్సును నిర్వహించారు. శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు ఎమర్జెన్సీ కాల్ 112 గురించి నోట గురించి వివరించారు. గుర్తుతెలియని అపరిచిత వ్యక్తులతో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఎవరైనా వ్యక్తులు ఏదైనా తినుబండారాలు ఇస్తే వాటిని తినరాదని పేర్కొన్నారు. అమ్మాయిలు పట్ల ఎవరైనా వ్యక్తులు చెడుగా ప్రవర్తించినట్లయితే తల్లిదండ్రులకు కానీ సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులకు తెలుపాలన్నారు. లేనిపక్షంలో 112 కు ఫోన్ చేయాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. శక్తి యాప్ గురించి వివరించి యాప్ ను డౌన్లోడ్ చేయించి విద్యార్తినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోషక ఆహారంతోనే చిన్నారులకు ఆరోగ్యం: ఐసిడిఎస్ సూపర్వైజర్





**మహానంది, పల్లె వెలుగు**



పోషక ఆహారం తీసుకుంటే చిన్నారులు ఆరోగ్యకరంగా ఎదుగుతారని మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ పక్వాడపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ... ఈ నెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డపుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలు, చిన్నారులకు అందించే పోషక విలువలతో కూడిన పదార్థాలను సద్వినియోగపర్చు కోవాలని కోరారు.పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పోషకాహార లోపాలను తగ్గించడానికి వారి ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులపై దృష్టి సారిస్తారు. ఇది పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం అని అన్నారు.వైద్యాధికారి డాక్టర్ వేణు కార్తికేయ మాట్లాడుతూ..రెండు సంవత్సరాల పిల్లలకు ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం పోషక ఆహారంతో పాటు, ఇంటి,బయట ఆటలను ప్రోత్సహించాలన్నారు. దీంతో శారారీక నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. పిల్లలకి చరవాణిలు, టీవీలా వాడకాన్ని తగ్గించి, కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు సమయం కేటాయించి, కథలు, సంప్రదాయాలు, పుస్తకాలు చదవడం, అనుబంధాలు పలు విషయాలు గురించి వారికి వివరించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం గర్భిణులకు వైద్యాధికారి రక్త పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ అమినాబి, హెల్త్ సూపర్వైజర్ గిడ్డమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి.**

**రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయాలి సిఐటియు డిమాండ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**





ఈరోజు స్థానిక సుందరయ్య భవన్లో సిఐటియు విస్తృత సమావేశము పీఎస్ గోపాల అధ్యక్షతన జరిగింది. అంగనవాడి జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె వెంకటమ్మ పట్టణ కార్యదర్శి తిప్పన్న సహాయకాదర్శి లక్ష్మన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లైన అంగనవాడి ఆశ తదితర వారికి కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వాళ్ళని కనీస వేతనాలు అమలు చేసి రెగ్యులర్ చేయాలని కోర్టు తీర్పుని వెంటనే అమలు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కార్మిక హక్కుల సాధన కోసం సిఐటియు రాష్ట్ర మహాసభలు ఈనెల నంద్యాలలో జరుగుతున్నాయని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. మహాసభలను జయప్రదం చేసి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి, సరోజ,పద్మ, వరలక్ష్మి లక్ష్మిదేవి రాజేశ్వరి లలిత కరుణ శ్రీదేవి హమాలి యూనియన్ రంగా గోవిందు.తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ ఆర్కే వ్యాఖ్యలపై వైసీపీ సమరభేరి





**ఆర్కేపై తిరగబడ్డ వైసీపీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

**మహిళల గౌరవాన్ని కించపరిచారంటూ నేతల ఆగ్రహం.**

**రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**వైసీపీ నేతల హెచ్చరిక:**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

"రాధాకృష్ణ.. ఖబడ్దార్!" ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణపై వైసీపీ నేతలు నిప్పులు చెరిగారు. 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కార్యక్రమంలో మహిళలను, వైసీపీ కార్యకర్తలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతిక విలువలు వదిలేసి, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన ఆర్కేతో పాటు ఏబీఎన్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పచ్చ పార్టీకి వంత పాడుతూ.. జర్నలిజం ముసుగులో నీచమైన రాజకీయాలు చేస్తున్నారంటూ ఏబీఎన్ ఆర్కేపై వైసీపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ నెల 4వ తేదీన ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' ప్రోగ్రామ్‌లో మహిళలను కించపరిచేలా, అత్యంత అసహ్యకరమైన వ్యాఖ్యలు చేశారంటూ నంద్యాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ అస్రార్ బాషాకు ఫిర్యాదు చేశారు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మరియు పార్టీ నేతలు జగన్ మోహన్ రెడ్డి చెబితే సొంత భార్యలను కూడా చెల్లెళ్లుగా భావించే వెన్నెముక లేని బ్యాచ్ అంటూ ఆర్కే చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక పార్టీని విమర్శించడం మాత్రమే కాదని.. మహిళా లోకాన్ని, కట్టుకున్న భార్యలను అవమానించడమేనని నేతలు మండిపడ్డారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మరియు వైసీపీ నేతలు మాట్లాడుతూ.. "రాధాకృష్ణకు అసలు సంస్కారం ఉందా? నీకు తల్లి, చెల్లి, భార్య లేరా? రాజకీయ విమర్శలు చేయాలంటే నీతిగా చేయాలి. అంతేకానీ, వైసీపీ కార్యకర్తల భార్యల గురించి అంత నీచంగా మాట్లాడతారా? జర్నలిజం పేరుతో నువ్వు చేస్తున్నది అరాచకమని ఫైర్ అయ్యారు. వెంటనే ఆర్కేపై, ఆ ఛానల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి ఖబడ్దార్!"అని హెచ్చరించారు. ఈ నెల 4వ తేదీన ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' ప్రోగ్రామ్‌లో పాల్గొన్న యాంకర్, ఎడిటర్ మరియు మేనేజ్‌మెంట్ అందరినీ బాధ్యులను చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు పట్టుబట్టారు. మహిళలను కేవలం వస్తువులుగా చిత్రీకరిస్తూ, లింగ సమానత్వాన్ని దెబ్బతీసేలా ఆర్కే ప్రసంగాలు ఉన్నాయని వారు ఆరోపించారు. బాధ్యతాయుతమైన జర్నలిజం స్థానంలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఏబీఎన్ వైఖరిపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిద్ధమవుతున్నామని వైసీపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు పిపి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ లీగల్ సెల్ స్పోక్ పర్సన్ తిమ్మారెడ్డి,రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి,స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ శ్రీనివాసులు,జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ సెక్రటరీలు శివ నాగిరెడ్డి, దేవానగర్ బాషా,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు తిరుపతయ్య, నంద్యాల అసెంబ్లీ వైసిపి లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, ,సాయిరాం రెడ్డి, నంద్యాల అసెంబ్లీ ఎస్టి సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, నంద్యాల అసెంబ్లీ దూదేకుల సంఘం మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ, ఫైసీపీ కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# మీడియా మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన ప్రజా ప్రతితులు





**దొర్నిపాడు ఏప్రిల్ 9 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామానికి చెందిన ఎస్ఎండి అనీఫ్ పత్రికలో పని చేసిప్రస్తుతం ఏ,ఎం న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న అనీఫ్ పక్షవాతానికి గురై అనారోగ్యంతో ఉన్న ఆయనను మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లెసురేంద్ర ,నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు ఏరువ ప్రసాద్ రెడ్డి, బబ్బురి చిన్న వెంకటస్వామి, నీటి సంఘం అధ్యక్షుడు లింగుట్ల నాయుడు మహేశ్వర్ రెడ్డి,లు గురువారం ఆయన నివాస గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి,విషయ తెలుసుకొని ఆయనకు తమ వంతు ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలను అందజేసినట్లు వారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం మా మధ్యలో ఉండి సోదరుభావంతో మెలుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజలకు తెలియజేస్తూ అహర్నిశలు కృషిచేసిన మా మీడియా మిత్రులు పక్షవాతానికి గురి అయ్యి అనారోగ్యం పాలు కావడంతో ఆయనకుటుంబానికి మా వంతు సహకారంగా పది వేల రూపాయలు అందజేసినట్లు వారు తెలిపారు, ఆయన కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వం వైపు గజ్జెహళ్లి ప్రాథమిక ఆరోగ్య అడుగు

**గర్భిణీ స్త్రీలకు సమగ్ర వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు**



**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 09**

గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడుతూ, మాతాశిశు మరణాలను తగ్గించే లక్ష్యంతో గజ్జహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ న్యూటన్ తెలిపారు. ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సమగ్ర యాంటెనాటల్ కేర్ సేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు గర్భిణీలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ముఖ్యంగా అధిక ప్రమాద గర్భాలను ముందుగానే గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంపై డాక్టర్ న్యూటన్ మాట్లాడుతూ, "మా లక్ష్యం కేవలం వైద్య పరీక్షలు చేయడం మాత్రమే కాదు, గర్భిణీ స్త్రీల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం. సరైన పోషకాహారం, పరిశుభ్రత పాటించడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉంటారు," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది, ఆశ వర్కర్లు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దారును ఆహ్వానించిన రెవెన్యూ సిబ్బంది

**ఆళ్లగడ్డ (చాగల మర్రి) ఏప్రిల్ 9 పల్లె వెలుగు**

అమరావతి నుండి రెవెన్యూ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తూ చాగలమర్రి నూతన తహసీల్దారుగా విధుల్లో చేరిన ఫణీంద్రుడు ను తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది గురువారం ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, మండల సర్వేయర్ దేవరాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తార్, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# రాయలసీమ హక్కులపై 12 ఏళ్లుగా సాగుతున్న మోసం




**మూడు ప్రభుత్వాలపై బొజ్జా దశరథరామిరెడ్డి ఘాటు విమర్శలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో రాయలసీమకు హామీ ఇచ్చిన హక్కులను గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మూడు ప్రభుత్వాలు అమలు చేయకపోవడం కేవలం నిర్లక్ష్యం కాదు.. ఇది స్పష్టమైన ద్రోహం అని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం నంద్యాల పట్టణంలోని సమితి కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జా మాట్లాడుతూ.. విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీతో పాటు తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులు, కడప ఉక్కు కర్మాగారం, గుంతకల్లు రైల్వే జోన్, అనంతపురంలో ఎయిమ్స్ వంటి హామీలు అన్నీ కేవలం ఎన్నికల నినాదాలుగానే మిగిలిపోయాయని, ఒక్క అడుగు కూడా ముందుకు వేయని పాలకుల వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. అలగనూరు రిజర్వాయర్ నుంచి గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులు, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం వరకు అన్ని ప్రాజెక్టులు ప్రకటనలకే పరిమితమైపోయాయని, పుష్కర కాలంగా రాయలసీమ ప్రజలను మభ్యపెట్టడమే ప్రభుత్వాల పని అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమను పూర్తిగా వనరుల దోపిడి కేంద్రంగా మార్చి, నీరు, అటవీ సంపద, ఖనిజాలను ఇతర ప్రాంతాలకు తరలించేసి ఈ ప్రాంతాన్ని నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకుని, వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు, కూలీలు, కౌలు రైతులను ఉపాధి లేకుండా చేస్తూ, ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఇతర ప్రాంతాలకు తరలించడం అత్యంత దారుణమని మండిపడ్డారు. కోస్తా ప్రాంతంలో పండిన వరి పంటను కనీస మద్దతు ధరకు భారీ స్థాయిలో కొనుగోలు చేపడుతున్న ప్రభుత్వాలు, అదే సమయంలో ప్రభుత్వ సూచనల మేరకు వరికి ప్రత్యామ్నాయంగా రాయలసీమలో పండిస్తున్న చిరుధాన్యాలు, పప్పు దినుసులను కనీస మద్దతు ధరకు సేకరించడంలో స్పష్టమైన వివక్ష చూపుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "రాయలసీమకు హక్కులు కాగితాలపైనేడ అమలులో మాత్రం సున్నా" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పదేళ్లు హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించాల్సి ఉన్నప్పటికీ, ఆగమేఘాల మీద రాజధాని మార్పిడి చేసి రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టారని, దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ సమానంగా బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. "రాయలసీమకు న్యాయం చేయకుండా రాజధాని అభివృద్ధి పేరుతో నాటకాలు ఆపాలి" అని ఆయన హెచ్చరించారు. సమితి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..అమరావతి రాజధాని పేరుతో కొత్త హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు ముందుగా రాజధాని ఆదాయంలో రాయలసీమ వాటా ఎంత? రాజధానిలో రాయలసీమ వాసులకు ఎన్ని ఉద్యోగాలు? రాజదానిలో రాయలసీమ నిరుద్యోగులకు ఉపాధి, వ్యాపారాల కోసం ఎంత భూమి కేటాయింపు? అనే అంశాలను స్పష్టంగా ప్రకటించి, పార్లమెంట్ ద్వారా చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఈ ద్రోహంపై మౌనం పాటించడం, రాయలసీమ సమాజం నిశ్శబ్దంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంటూ, ఇకపై ప్రజలను చైతన్యపరిచే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో ఆందోళనలు, కార్యక్రమాలు చేపట్టి రాయలసీమ హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమితి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..అమరావతి రాజధాని పేరుతో కొత్త హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు ముందుగా రాజధాని ఆదాయంలో రాయలసీమ వాటా ఎంత? రాజధానిలో రాయలసీమ వాసులకు ఎన్ని ఉద్యోగాలు? రాజదానిలో రాయలసీమ నిరుద్యోగులకు ఉపాధి, వ్యాపారాల కోసం ఎంత భూమి కేటాయింపు? అనే అంశాలను స్పష్టంగా ప్రకటించి, పార్లమెంట్ ద్వారా చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఈ ద్రోహంపై మౌనం పాటించడం, రాయలసీమ సమాజం నిశ్శబ్దంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంటూ, ఇకపై ప్రజలను చైతన్యపరిచే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో ఆందోళనలు, కార్యక్రమాలు చేపట్టి రాయలసీమ హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.సమితి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..అమరావతి రాజధాని పేరుతో కొత్త హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు ముందుగా రాజధాని ఆదాయంలో రాయలసీమ వాటా ఎంత? రాజధానిలో రాయలసీమ వాసులకు ఎన్ని ఉద్యోగాలు? రాజదానిలో రాయలసీమ నిరుద్యోగులకు ఉపాధి, వ్యాపారాల కోసం ఎంత భూమి కేటాయింపు? అనే అంశాలను స్పష్టంగా ప్రకటించి, పార్లమెంట్ ద్వారా చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఈ ద్రోహంపై మౌనం పాటించడం, రాయలసీమ సమాజం నిశ్శబ్దంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంటూ, ఇకపై ప్రజలను చైతన్యపరిచే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో ఆందోళనలు, కార్యక్రమాలు చేపట్టి రాయలసీమ హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, బెక్కెం రామసుబ్బారెడ్డి, బాలీశ్వరరెడ్డి, సంజీవ, రామనాగిరెడ్డి, రెడ్డి జాఫర్, చంద్రశేఖర్, యుగంధర్, ఎంసీ కొండారెడ్డి, మనోజ్, దశరథరామ్, శివరాంరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎర్రం శంకర రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసిస్టు సుబ్బారావు బదిలీ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 9 :**

బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న సుబ్బారావు బదిలీ అయ్యారు. ఆయనను అవుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేస్తూ వైద్య శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్మసిస్టు సుబ్బారావు బదిలీ అవుతారన్న విషయం తెలియగానే ముందే ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాలుగేళ్ల పాటు ఫార్మసిస్టుగా పనిచేసిన సుబ్బారావు విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలు మరచిపోలేనివని వైద్యాధికారులు సవిత, భావన రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావును వైద్య సిబ్బంది సన్మానించారు. ఫార్మసిస్టుగా పనిచేస్తున్న సుబ్బారావు సీనియర్ ఫార్మసిస్టు పదోన్నతి విభాగంలో ఉన్నారు. మరో రెండు నెలల లోనే ఆయనకు పదోన్నతి లభించే అవకాశం ఉంది. నంద్యాల జిల్లాలో జిల్లెల్ల, పేరు సోముల, టంగుటూరు, దీబగుంట్ల, మోత్కూరు, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫార్మసిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చిత్తూరు,కడప అనంతపురం కర్నూలు జిల్లాలలో 30 కి పైగా ఫార్మసీలో పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని తెలుస్తోంది. కొత్త రిక్రూట్మెంట్ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

## నూతన తహసిల్దారుగా ఫణీంద్రుడు

**ఆళ్లగడ్డ(చాగలమర్రి) ఏప్రిల్ 9 పల్లె వెలుగు**




చాగలమరి మండలం నూతన తహసిల్దార్ గా ఫణీంద్రుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఫుల్ అడిషనల్ చార్జి తాసిల్దారుగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ యధావిధిగా డిప్యూటీ తాసిల్దారుగా చాగలమర్రి మండల కేంద్రంలో తహసిల్దారు కార్యాలయంలో యధావిధిగా కొనసాగుతున్నారు. నూతన తాసిల్దారుగా విధుల్లో చేరిన ఫణీంద్రుడు అమరావతిలో సీ సీ ఎల్ఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చాగలమర్రి కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, భూమి సర్వేలు, జనగణన, తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. వివిధ రకాల భూ సమస్యలను, రస్తా పోరంబోకు, వాగు పోరంబోకు, నదీ తీర ప్రాంతాలలోని అక్రమ తవ్వకాలు, భూ కబ్జాలపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులచే సర్వే నిర్వహించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎన్నో సంవత్సరాల కాలం నుండి భూ సమస్యలతో సతమతమవుతున్న రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఆయన తెలిపారు.

## సిగ్నల్స్ దగ్గర గ్రీన్ మ్యాట్ రూఫ్ ఏర్పాటు చేయాలి

**ఆదోని (పల్లె వెలుగు):**



ప్రధాన ట్రాఫిక్ సింగ్నల్స్ దగ్గర గ్రీన్ మ్యాట్ రూఫ్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నహీమ్అహ్మద్ వినతిపత్రం అందజేశారు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్ శశిధర్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మోహన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదోని పట్టణంలో గత కొన్ని రోజులుగా భారీ స్థాయి లో ఎండాలు నమోదు కావడంతో రోడ్డు పై వాహనా దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎండా దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వాహన దారులకు ఉపశమనం కల్పించే విధంగా నగరంలో ప్రధాన సిగ్నల్స్ దగ్గర గ్రీన్ మ్యాట్ తో రూఫ్ ఏర్పాటు చేయగలరని డిమాండ్ చేశారు కర్నూల్ నగరంలో ఏర్పాట్లు చేసారని గుర్తు చేసారు.ఎండ తీవ్రత ఎక్కువగా నమోదు కావడంతో ప్రజలు, ప్రయాణికులు దాహం తీర్చుకోవడానికి ఇబ్బందులు గురవుతున్నారు కావున బస్టాప్ లలో ముఖ్యమైన రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తి తీర్చాలని విజ్ఞప్తి చేసారు.

## డైమండ్ డేకాయిట్ రేపు రిలీజ్ అయ్యే పోస్టర్ను ఆంధ్రప్రదేశ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు చాంబర్ నందు పోస్టరు ఆవిష్కరణ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**




డైమండ్ డికాయిట్ సినిమాలో నటించిన నటీనటులకు నంద్యాల జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్, మరియు ఆంధ్రప్రదేశ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటుపల్లి హరిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మార్కెట్ యార్డులోని లోని వారి ఆఫీస్ నందు ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మహిళలు కచ్చితంగా నాలుగు షోలు ఉచితంగా ప్రదర్శిస్తున్నారు అందరూ శ్రీరామా సినీ కాంప్లెక్స్ కు వెళ్లి సినిమాను చూడవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా ఇలాంటి సినిమాల్లో నటిస్తూ మరిన్ని గొప్ప సినిమాలు నిర్మించాలని నేను ఆశిస్తున్నాను అని ఆయన తెలిపారు. అదేవిధంగా నంద్యాల పట్టణం స్థానికులు ఈ సినిమాలో నటించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.ఈ సినిమాను ప్రతి ఒక్కరు చూసి ఆదరించాలని ఆయన కోరారు .అదేవిధంగా ఈ సినిమాలో నటించిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సినిమా కడప జిల్లా పరిసర ప్రాంతాలలో దాదాపు 50 ప్రముఖ పరిసర ప్రాంతాలలో ఈ సినిమాలో చిత్రీకరించడం జరిగింది. సినిమాలో నిర్మాత మరియు సినిమా హీరో పార్థ గోపాలు, కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం, డైలాగ్స్ మరియు డైరెక్షన్ సూర్య యాదవ్ వీరి ఆధ్వర్యంలో నిర్మించిన కుటుంబ కథా చిత్రం నటినటులు నంద్యాల పట్టణానికి చెందిన డాక్టర్ సకారం,ఏ.సీ వెంకట వెంకటసుబ్బయ్య, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మరియు సీనియర్ దళిత బహుజన నాయకుడు,గురు భవాని ఎం.సీ మధుబాబు, మరియు మురళీకృష్ణ తదితరులు ఈ సినిమాలో నటించారు. ఈ సినిమా పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో ఎం.లింగస్వామి పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, మరియు దళిత సంఘాల గౌరవాధ్యక్షులు, డా.జి .బాలస్వామి. న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు, ఎన్ . లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా బీసీ సంఘాల నంద్యాల జిల్లా అధ్యక్షులు శేషయాదవ్, రియల్ ఎస్టేట్ వ్యాపారి పృథ్వి యాదవ్, నక్క చెన్నయ్య మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పెద్దన్న రియల్ ఎస్టేట్ వ్యాపారి మరియు దళిత నాయకుడు, ఎర్రమల మధు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు, గంటల దస్తగిరి పాత్రికేయులు, కొమ్మపాలెం చిరంజీవి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి, కొమ్మపాలెం సునీల్, నంది పత్రిక నంద్యాల జిల్లా బ్యూరో వెంకట్, సలికమేని గోపాల్ యాదవ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సినిమాను అందరూ జయప్రదం చేసి విజయవంతం చేయాలని పలువురు కోరారు.

## నెరవాడ గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్







**పాణ్యం ఏప్రిల్ 9 పల్లె వెలుగు :**

విధి నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా,బాధ్యతాయుతంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు.మండలంలోని నెరవాడ గ్రామంలోనీ సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఈయన సచివాలయ సిబ్బందితో మాట్లాడారు.సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ హాజరు సంక్షేమపథకాలు, లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు.సచివాలయ సిబ్బంది పనితీరుతో ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, కార్డుదారులకు అందుతున్న సరుకుల నాణ్యత,డీలర్ల పనితీరును పరిశీలించి, అవకతవకలుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామంలో కొన్ని ఏళ్ల నుంచి నెలకొన్న రైల్వే వంతెన సమస్యను గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేశారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ తరచుగా వర్షాకాలంలో నీట మునిగిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని నిరంతరాయంగా నీరు చేరడం వల్ల వాహనదారులు,లారీలు పెద్ద వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గ్రామంలోకి రావలసి వస్తుందని దాని చేత ఇబ్బందులు పడుతున్నామని అని వారు తెలిపారు.రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ శంకర్ రెడ్డి,ఆర్ఐ రాము, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు,గ్రామ నాయకులు అమర సింహారెడ్డి, మునీశ్వర్ రెడ్డి,నారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబుర్జులో 'జల' సిరి రూ.30 లక్షలతో ఇంటింటికీ తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన





**పల్లె వెలుగు -డోన్**

కొత్తబుర్జు గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరబోతోందని గ్రామంలోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక అడుగు వేసింది. రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న “ఇంటి ఇంటికి తాగునీటి పైప్‌లైన్” పనులకు గురువారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా ఘనంగా శంకుస్థాపన చేశారు. గత నెల మార్చి 9న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కొత్తబుర్జులో ఉన్న తీవ్ర నీటి ఎద్దడిని స్వయంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విన్నపానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, తక్షణమే నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశించిన నెల రోజుల్లోనే పనులు కార్యరూపం దాల్చడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే కోట్లశంకుస్థాపన అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ..“కొత్తబుర్జు గ్రామస్తులు ఏళ్లుగా పడుతున్న నీటి కష్టాలను చూసి నా మనసు కరిగింది. ఈ సమస్యను శాశ్వతంగా దూరం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. నేడు ప్రారంభించిన ఈ పైప్‌లైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.“గ్రామ సమగ్ర అభివృద్ధికి కలెక్టర్ మార్గదర్శనం జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా గ్రామంలో పర్యటించి మౌలిక వసతులపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు: పారిశుధ్యం: గ్రామంలో 30 కొత్త టాయిలెట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ప్రతి ఇంటికీ కరెంట్ అందేలా చూడాలని, పనిచేయని వీధి దీపాలను వెంటనే బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు డ్రైనేజీ గ్రామంలోని అధ్వాన్నమైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే కొత్త కాలువలు, రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహులు, లక్క సాగరం లక్ష్మీరెడ్డి, వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, రాఘవేంద్ర గౌడ్, శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ రమేష్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర-2026 కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లి**

**విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి చర్యలు**

**హజ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి**

**ఏపీ నుంచి హజ్ కు 2000 మంది ప్రయాణికులు**

**అమరావతి. ఏప్రిల్ 09 (పల్లె వెలుగు ):**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి హజ్ – 2026 కి మొత్తం 2000 మంది యాత్రికులు బయలుదేరనున్నారని, అందులో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి ఏప్రిల్ 18 మరియు 19 తేదీలలో 352 మంది ప్రయాణికులు బయలుదేరనున్నారని, వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికార యంత్రంగాన్ని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఫరూక్ ఆదేశించారు. గురువారం గన్నవరం ఎస్ఎం కన్వెన్షన్ హాల్ లో హజ్ క్యాంప్ –2026 కు ఏర్పాట్లపై మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ అధ్యక్షతన సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగర నడిబొడ్డున అన్ని సౌకర్యాలతో హజ్ భవన్ నిర్మించడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో కూడా ఎంబార్కేషన్ కేంద్రం ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్ పేయి దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువెళ్లడంతో ఏంబార్కేషన్ కేంద్రం మంజూరు అయిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ ప్రయాణికులకు ఏంబార్కేషన్ కేంద్రం అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలలోని కేంద్రాలకు వెళ్లాల్సి వస్తున్నదన్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా కేంద్రం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి విజయవాడకు ఏంబార్కేషన్ కేంద్రం మంజూరు చేయించారని అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ గారికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు గారికి , పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారికి మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు.పవిత్ర మక్కాయాత్ర హజ్ కు వెళ్లే యాత్రికులందరికీ, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో విజయవాడలో హజ్ హౌస్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ నుంచి హజ్ కి వెళ్లే ప్రయాణికులు అందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముస్లిం మైనారిటీల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. **పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం** రాష్ట్రం నలుమూలల నుండి విజయవాడకు చేరుకునే ప్రయాణికులందరికి ఏర్పాటు చేసే క్యాంప్ లో హజ్ యాత్ర విజయవంతం కోసం అనుసరించాల్సిన నియమ నిబంధనలు, పద్ధతులు, వ్యవహరించాల్సిన తీరును విశదీకరించాలని సూచించారు. విజయవాడ నుండి మదీనాకు ప్రత్యేక విమానాల ఏర్పాటు, యాత్రికుల బోర్డింగ్ వివరాలను హజ్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. యాత్రికుల లగేజీని వేగంగా తరలించేలా చూడాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.విమానాశ్రయంలోహజ్ యాత్రికుల కోసం ప్రత్యేక కౌంటర్లు, విడిగా అరైవల్/ డిపార్చర్ లాంజ్–లను, నమాజు వసతిని కేటాయించాలని, చెక్–ఇన్ ప్రక్రియ కోసం అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రయాణికుల రాకపోకల విషయంలో హజ్ కమిటీతో సమన్వయం చేసుకోవాలన్నారు. హజ్ వీసాలను త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.గ్రూపుల కోసం ముందస్తు క్లియరెన్స్ సౌకర్యం కల్పించాలని పాస్ పోర్ట్ వెరిఫికేషన్ కోసం 24/7 సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. యాత్రికుల కోసం భద్రతా ప్రోటోకాల్ ను పెంచాలని, మహిళా




యాత్రికుల కోసం ప్రత్యేక మహిళా సిబ్బందితో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. క్యాంప్ లు,లాంజ్–ల వద్ద సిసిటివి నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితి ని సంబంధిత అధికార యంత్రాంగం తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా చర్యలు అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. కరెన్సీ మార్పిడి, హజ్ చెల్లింపుల కోసం క్యాంప్ తో పాటు విమానాశ్రయం వద్ద తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా మార్పిడి సౌకర్యం, డిజిటల్ బ్యాంకింగ్ మద్దతు అందించాలని ఆదేశించారు.ప్రత్యేకంగా బస్సులు నడపాలి హజ్ యాత్రకు వెళ్ళేందుకు విజయవాడకు చేరుకునే యాత్రికులు అందరూ క్యాంప్ నుండి విమానాశ్రయం కు ఇబ్బందులు లేకుండా చేరుకునేలా ప్రత్యేక ఏసీ బస్సులను నడపాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. క్యాంప్, విమానాశ్రయం వద్ద తగినంత మంది వైద్యులు, నర్సులను అందుబాటులో ఉంచి, ప్రయాణానికి ముందు తప్పనిసరి ఆరోగ్య పరీక్షలు, ఉచిత వ్యాక్సినేషన్లు అందించాలన్నారు. అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచాలన్నారు. **భద్రత ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలి**(హజ్ యాత్ర క్యాంప్ వద్ద తగినంత భద్రతా సిబ్బందితో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖకు మంత్రి ఫరూక్ సూచించారు. నేషనల్ హైవే–16 పై ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని, యాత్రికులకు రక్షణ కల్పించడంతో పాటు, మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచాలన్నారు.క్యాంప్ వద్ద అంతరాయం లేని విద్యుత్ సరఫరా, బ్యాకప్ జనరేటర్లను సిద్ధం చేయాలన్నారు.లాంజ్–లలో 24/7 లైటింగ్ మరియు ఏసీ సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతిరోజు సరిపడా ఆర్.ఓ తాగునీటిని సరఫరా చేయాలని,క్యాంప్ వద్ద తగినన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేసి, రోజువారీ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. లిఅగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని క్యాంప్, వద్ద, విమానాశ్రయం వద్ద ఫైర్ ఇంజన్ల వాహనాలను అందుబాటులో ఉంచాలాన్నారు.మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, అత్యవసర పరిస్థితుల్లో ఖాళీ చేసే విధానాలపై వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. యాత్రికుల మార్గాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో హజ్ అప్డేట్స్ కోసం రోజువారీ మీడియా బులెటిన్లను విడుదల చేయాలని,సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, తదితర సమాచార మార్గాల ద్వారా చేసి, ఎప్పటికప్పుడు సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో హజ్ యాత్ర విజయవంతం కోసం భాగస్వాములై యాత్రికులు అందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.ఈ సమీక్షలో హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షుబ్లీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , హజ్ కమిటీ సభ్యులు, హజ్ కమిటీ సీఈఓ గౌస్ పీర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల విద్యార్థులకు సువర్ణావకాశం..సీఏ,సిఎంఏ లక్ష్యంగా ప్రత్యేక కోచింగ్

**ఇంటర్‌తోనే సీఏ,సిఎంఏకు బాటలు.**

**ప్రత్యేక కోచింగ్‌తో న్యూక్లియస్ జూనియర్ కళాశాల ముందడుగు. కళాశాల ప్రిన్సిపాల్ మురళీ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణములో(వాణిజ్య రంగంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనుకునే విద్యార్థులకు నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల సువర్ణావకాశాన్ని కల్పిస్తోంది. ఇంటర్మీడియట్ దశలోనే సీఏ , సిఎంఏ ఫౌండేషన్ కోర్సులను పూర్తి చేసేలా ప్రత్యేక అకాడెమిక్ ప్రణాళికతో కోచింగ్ న్యూక్లియస్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తోంది. అంతే కాకుండా జేఈఈ , నీట్ వంటి పోటీ పరీక్షలతో పాటు వాణిజ్య రంగంలో




కెరీర్‌ను లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఈ సంస్థ మార్గదర్శకంగా విద్యార్థులకు నిలుస్తోంది.. సీఈసీ , ఎంఈసీ గ్రూపుల విద్యార్థులకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపొందించి, సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు పెంచేలా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన కొనసాగుతోంది. ప్రతి అంశంపై లోతైన అవగాహన కల్పించేందుకు రెగ్యులర్ టెస్టులు, ప్రత్యేక డౌట్ క్లారిఫికేషన్ సెషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల వర్గాలు వెల్లడించాయి. ఇంటర్‌తో పాటు ప్రొఫెషనల్ కోర్సులను అనుసంధానం చేయడం వల్ల విద్యార్థులు తక్కువ సమయంలోనే తమ లక్ష్యాలకు చేరువ కావచ్చని నిర్వాహకులు తెలిపారు. “ప్రతి రోజు చిన్న పురోగతి పెద్ద విజయాలకు దారి తీస్తుంది” అనే నినాదంతో విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తూ శిక్షణ ఇస్తున్నారు.. నంద్యాలలోని పద్మావతి నగర్,సరస్వతి నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ఈ కళాశాలకు ఇప్పటికే తల్లిదండ్రులు,విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు సమాచారం. ఆసక్తి గల వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. 96180 77735, 99085 13579 మరిన్ని వివరాల కోసం పైన కనపరిచిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# సమాచారం హక్కు పై అవగాహన కలిగి ఉండాలి: సబ్ రిజిస్టర్ శ్రీధర్ గుప్త

**గూడూరు పల్లెవెలుగు ఏప్రిల్ 9**

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గూడూర్ సబ్ రిజిస్టర్ గుప్తా అన్నారు. గురువారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ప్రజలకు చైతన్యవంతులుగా చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం జవాబుదారితనం, అవినీతిరహిత పాలనను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎల్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# వెక్కిరిస్తున్న సమావేశాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 9 :**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి మూడు నెలలకు ఓసారి జరిగే సమావేశాలు వెక్కిరింపుగా మారుతున్నాయి. సమావేశానికి పూర్తి నివేదికలతో హాజరుకావాలని సంబంధిత అధికారులకు తాఖీదులు పంపుతున్నారు. వచ్చిన అధికారులంతా, తమ శాఖ పరిధిలో అది చేశాం, ఇది చేసాం అని చెప్పడంతోనే సరిపుచ్చుతున్నారు. గత సమావేశాలలో జరిగిన సమస్యల పరిష్కార విషయంలో మరో దఫా జరిగే సమావేశాలలో ఏమాత్రం చర్చించడం లేదు. సమావేశాలకు గైరాజరవుతున్న అధికారులపై చర్యలు లేవు. రానివారికి సమావేశాలకు ఎందుకు రాలేదని సంజయిషీ నోటీసులతోనే సరిపుచ్చుతున్నారు. సమావేశానికి వచ్చి నా అధికారులంతా ఏదో వచ్చాం! పోయాం! సర్పంచుల పదవీకాలం ఈనెల రెండవ తేదీ నాటికి ముగియడంతో వారి స్థానంలో ప్రభుత్వం మండల స్థాయిలో పనిచేస్తున్న అధికారులను ఆఫీసర్లుగా నియమించింది. వీరి హయంలోనైనా గ్రామాల అభివృద్ధి విషయంలో అధికారులు చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డయాస్ కూడా వెక్కిరింపే మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేసే డయాస్ కూడా వెక్కిరింపుగా మారింది. సాధారణంగా గ్రామ పంచాయతీలలో మునిసిపాలిటీలో సమావేశాలు జరుగుతున్నప్పుడు సర్పంచ్ గాని మండల అధ్యక్షుడు కానీ, మేయర్ కానీ అధ్యక్ష స్థానంలో ఉండి సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. వీరు లేనిపక్షంలో మండల ఉపాధ్యక్షుడు కానీ, గ్రామ ఉప సర్పంచ్ గాని సమావేశాన్ని అధ్యక్ష స్థానంలో ఉండి సభను నిర్వహించాల్సి ఉంటుంది. కానీ బండి ఆత్మకూరు మండల సర్వ సభ్య సమావేశంలో మాత్రం ఇందుకు భిన్నంగా జరుగుతూ ఉంది. మండల అధ్యక్షుడు తో పాటు, ఉపాధ్యక్షుడు కూడా వేదికపై కూర్చొని సమావేశాలు నిర్వహించడం చర్చకు దారితీస్తూ ఉంది. సభా సాంప్రదాయలకు తిలోదకాలిచ్చి మండల పరిషత్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తోటి సభ్యులు క్రింది స్థాయి సిబ్బంది ముక్కున వేలు వేసుకుంటున్నారు. శుక్రవారం నాడు జరిగే మండల సర్వ సభ్య సమావేశంలోనైనా అధికారులు సభ సంప్రదాయాలను పాటించి మసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి: సబ్ రిజిస్ట్రార్ జగదీష్

**పల్లె వెలుగు -ప్యాపిలి**



ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడానికి ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సబ్ రిజిస్ట్రార్ జగదీష్ అన్నారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రజలకు ఈ చట్టం యొక్క విశిష్టతను వివరించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవడానికి =\× ఒక శక్తివంతమైన ఆయుధమని జగదీష్ పేర్కొన్నారు. ప్రజలు చైతన్యవంతులైతేనే అవినీతిని అరికట్టడం సాధ్యమవుతుందని, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పైసా ఖర్చును ప్రశ్నించే అధికారం సామాన్యుడికి ఉందని ఆయన తెలిపారు. సామాన్య ప్రజలు చాలా సులభంగా నిర్ణీత రుసుము చెల్లించి సమాచారాన్ని ఎలా పొందాలో ఆయన సోదాహరణంగా వివరించారు. 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వని పక్షంలో ఉన్నతాధికారులకు అప్పీలు చేసుకునే విధానాన్ని కూడా తెలియజేశారు.దసబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, నిబంధనలు పత్రాల విషయంలో ఎటువంటి సందేహాలున్నా ఈ చట్టం ద్వారా నివృత్తి చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు సామాజిక కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.?

## ఆలమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండలంలోని ఆలమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి పాములేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటులో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దటిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఇంటింటి చెత్తసేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి పాములేటి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శీలబోయిన చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు పత్తిబ్రహ్మయ్య.టిడిపి నాయకులు పత్తి బాచేపల్లి నారాయణ . పత్తిలక్ష్మీనారాయణ. ఉపాధి హామీ సహాయకుడు గురప్ప మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రుద్రవరం మండలం తాసిల్దార్ గా నాగ వీణ





**రుద్రవరం. పల్లె వెలుగు :**

రుద్రవరం మండలం తహసిల్దారుగా నాగవీణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ధోని ఆల్ఫ్రెడ్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మంగళగిరి లోని భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ కార్యాలయంలో( సిసిఎల్ఏ )విధులు నిర్వహిస్తున్న నాగవీణ ను రుద్రవరం మండల తహసిల్దారుగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దారును అధికారులు సన్మానించారు.

# పకడ్బందీగా జనగణన సర్వే

**ఆర్డిఓ వెంకట శివ**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 9:**

2027 కు సంబంధించి జనగణన సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ అన్నారు. గురువారం బండి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లకు సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆర్డిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మౌలిక వసతులు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణాంకాలు కీలకమని పేర్కొన్నారు. మొదటిసారిగా జనాభా గణాంకాలు డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. జనగణన సర్వే రెండు దశలలో జరుగుతుందని మొదటి దశలో గృహ వివరాలు ఆస్తుల వివరాలు గృహాల పరిస్థితిని సేకరిస్తామని పేర్కొన్నారు మే నెల నుండి జూన్ వరకు మొదటి దేశ జనగణన సర్వే పేర్కొన్నారు 2027 ఫిబ్రవరి నుండి 2వ దశ మొదలవుతుందని జనాభా వివరాలు ఆర్థిక స్థితిగతులు విద్య వ్యక్తిగత వలసల సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. జనగణన సేకరణలో ప్రజలతో సన్నిహితంగా మర్యాదగా వ్యవహరించి డేటాను సేకరించాలని సూచించారు. ప్రతి ఎనన్యుమరేటరు తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో వ్యాపును సక్రమంగా నిర్వహించాలని డేటా ఎంట్రీ సర్వర్కు లింకు చేయడం నేర్చుకోవాలని అన్నారు. వివరాలను సేకరించే సమయంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పద్మావతమ్మ ఎంఈఓ యశోద మండల సర్వేయర్ నాగప్రసాద్ ఏఎస్ఓ అరుణ జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ మహిళా సంరక్షకులు విలేజ్ సర్వేయర్లు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దారును ఆహ్వానించిన రెవెన్యూ సిబ్బంది

**చాగలమర్రి ప్రతినిధి ఏప్రిల్ 9 పల్లె వెలుగు**

అమరావతి నుండి రెవెన్యూ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తూ చాగలమర్రి నూతన తహసీల్దారుగా విధుల్లో చేరిన ఫణీంద్రుడు ను తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది గురువారం ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, మండల సర్వేయర్ దేవరాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తార్, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.




# నంద్యాల జిల్లా హజ్ యాత్రికుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎం డి ఫిరోజ్







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో జిల్లా హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా హజ్ యాత్రికుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొనడంతో నిర్వాహకులు వారికీ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ, ముస్లింలకు అత్యంత పవిత్రమైన హజ్ యాత్రకు అవకాశం లభించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు.హజ్ యాత్ర ఆధ్యాత్మిక శుద్ధి, నియమ నిష్ఠలు, సహనం మరియు సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. యాత్రికులు క్రమశిక్షణతో, ఆరోగ్య పరిరక్షణతో, మార్గదర్శకాలను పాటిస్తూ హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి ప్రపంచ శాంతికి ప్రత్యేక ప్రార్ధనలు చెయ్యాలని సూచించారు. హజ్ యాత్రికులకు సమగ్ర మార్గదర్శకత్వం అందిస్తూ శిక్షణ ఇస్తున్న ఇస్లామిక్ పండితులు, హజ్ కమిటీ అధికారులు,నిర్వాహకుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హజ్ యాత్రికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హజ్ యాత్రను సంపూర్ణంగా పూర్తి చేసేందుకు వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.అనంతరం హజ్ యాత్రికుల కోసం రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ కమిటీ



సభ్యులు డా ఇంతియాజ్ అహ్మద్, హాఫిజ్ అంజాద్ బాషా, హాఫిజ్ అబ్దుల్ హాది, రఫీ మౌలానా, మాబాషా మౌలాన, చాబోలు ఇలియాస్ మైనార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్ నాయీ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలి

**సి బెళగల్ మండలం లో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం**

**సి బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 9**

ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20నెలల పాలనలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఇందులో భాగంగానే సెలూన్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ను 200 యూనిట్లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. గురువారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ సి బెళగల్ మండలంలో లో విస్తృతంగా పర్యటించారు. సి బెళగల్ లో సెలూన్ షాపులను సందర్శించి 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు.ఈసందర్భంగా విలేకరులతో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలు సైతం సంతృప్తిగా ఉన్నారని వెల్లడించారు. 2026- 27 బడ్జెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గత బడ్జెట్లో కన్నా ఈ ఏడాది నిధులు శాతం పెంచడం హర్షణీయమన్నారు. వీటిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తూ తమ పబ్బం




గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతుందని చెప్పారు. దీనికి తోడు దేవాలయాల పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ఒకరికి అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అంతేకాకుండా దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలు వేతనం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కి ఆదరణ 3 కింద అధునాతన పరికరాలను త్వరలో అందించనుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బీసీల రక్షణకు కూటమి ప్రభుత్వం రక్షణ చట్టం తీసుకురానుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా డైరెక్టర్ పాలక వీటి విజయ్ కుమార్ కొండే శ్వర బాబు, వెంకటేశ్వర్లు, మద్దిలేటి మధు, జయ రాముడు, తిరుపతయ్య, నాగ కొండేశ్వర బాబు, ఎం శేఖర్, నీల కొండేష్ బాబు, శేఖర్, రామకృష్ణ, వీరేష్, వాసు కుమార్, సురేష్, గోపాల్, సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.

# కాస్కేడ్ విధానంతో ట్యాంకుల నింపుదలపై కలెక్టర్ ఫోకస్

**డోన్ నియోజకవర్గంలో నీటి సామర్థ్య పెంపుకు కార్యాచరణ. చిట్టచివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే లక్ష్యం. జలధార ప్రోగ్రామ్‌తో నీటి వనరుల బలోపేతం. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల.**

జిల్లాలో కాస్కేడ్ విధానం ద్వారా ట్యాంకులను సమర్థవంతంగా నింపేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో 'జలధార' కార్యక్రమంపై భూగర్భ జలశాఖ, జలవనరుల శాఖ, డ్వామా మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ ( ఏ పి ఎస్ ఆర్ ఏ సి) నోడల్ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి 'జలధార' కార్యక్రమానికి సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. జిల్లాలో గుర్తించిన 23 కాస్కేడ్ వ్యవస్థల ద్వారా 86 ట్యాంకులను నింపేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా డోన్ నియోజకవర్గంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, చిట్టచివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో జిల్లాకు సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ సరిహద్దులు, వాగులు, ట్యాంకులు, భూభాగ వినియోగ వివరాలతో కూడిన జియోస్పేషియల్ మరియు జి ఐ ఎస్ మ్యాప్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. అలాగే జిల్లాలోని 23 కాస్కేడ్ ట్యాంకులను టోపోషీట్ల ఆధారంగా ఒకే మ్యాప్‌లో సమగ్రంగా పేర్కొన్నారు. జిల్లాలోని 11 మండలాల్లో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని త్రాగునీటి సమస్యల పరిష్కారం, బనగానపల్లి పశ్చిమ ప్రాంతంలో కొత్త కాస్కేడ్ ప్రతిపాదన,



కొలిమిగుండ్ల, సంబంధిత ప్రాంతాల్లోని నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ జలశాఖ అధికారి రఘురాం, జలవనరుల శాఖ అధికారి శివశంకర్, డ్వామా పీడీ సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భూపోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావుకు నివాళులు

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



భూపోరాట యోధుడు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు దేశంలోని కార్మికులు, రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప విప్లవ నాయకుడని తెలిపారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.(ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, మండల సమితి సభ్యులు ఖాదర్, సుబ్బయ్య, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి స్వరూప, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పడం కాదు మాడ్రన్ స్లాటర్ హౌస్ కట్టించాలి :అబ్బాస్

కార్వాన్ ఏప్రిల్ గురువారం 9 పల్లె వెలుగు



కార్వాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జియగూడ కామేళను జూవీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని కామేళను సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అబ్బాస్ గారు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర గల జియగూడ కామేళను ఆధునికరించి మాడ్రాన్ కామేళ చేస్తాము గత ప్రభుత్వాలు వాగ్దానాలు చేసినాయి.రాజకీయాల పేరుతో కష్టాన్ని నమ్ముకొని బతుకుతున్న కార్మికులను ఇబ్బందులు పెట్టడం సరి కాదు అన్నారు.ఎన్నో పోరాటాల వల్ల 40కోట్లు కామేళ నిర్మించడానికి ఇస్తాము అని జిహెచ్ఎంసి జి.ఓ జారీ చేశారు. ఈ పేద కార్మికులు ఎక్కడ పోయి బ్రతకాలి, ఎలా బ్రతకాలి, ఎ విధంగా వారి కుటుంబాలను పోషించుకోవాలి అనే విషయం పై ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకి తెలియకుండా వాళ్ళ పొట్ట కొట్టి ఆకలి చావులకి కారణం అవుతుంది.

# ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలపై ఆగ్రహం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

మహిళల గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేసిన నేతలు



బద్వేల్ ఏప్రిల్ 9 (పల్లె వెలుగు)



వైయస్సార్ జిల్లా, బద్వేలు నియోజకవర్గంలో ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. వైయస్ఆర్ సీపీ నేతల భార్యలు, కుటుంబాలపై చేసిన వ్యాఖ్యలను పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ నేతల వ్యక్తిగత జీవితాలను కించపరుస్తూ ప్రచురించిన రాతలు అసహ్యకరమని పేర్కొన్నారు. వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాధాకృష్ణ క్షమాపణ చెప్పకపోతే వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరించారు. ఇలాంటి రాతలు రాసే వ్యక్తిని జర్నలిస్ట్‌గా పరిగణించవద్దని పాత్రికేయ లోకానికి విజ్ఞప్తి చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మతో పాటు వైయస్ఆర్ సీపీ నాయకులు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏబీఎన్ రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.?

# నద్దునూరి సమ్మయ్య సేవలు మరువలేనివి:సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్





కేసముద్రం, ఏప్రిల్ 09 పల్లె వెలుగు

ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న సిపిఐ అభివృద్ధికి కృషి చేసిన అమరజీవి కామ్రేడ్ నద్దునూరి సమ్మయ్య సేవలు మరువలేనివని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలోని స్థానిక కమ్యూనిటీ హాల్ లో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ విద్యాకమిటీ చైర్మన్, అమరజీవి కామ్రేడ్ నద్దునూరి సమ్మయ్య 20వ వర్ధంతి సందర్భంగా సమ్మయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంద భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో చొప్పరి శేఖర్, ఎన్.ఎ స్టాలిన్, వెల్పుగొండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు కొమురయ్య, వెల్పుగోండ ఏలీయా పలువురు వ్యక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ మాట్లాడుతూ సమ్మయ్య మరణానికి ముందు కేసముద్రం మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ, ఈ ప్రాంతంలో భూస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడిన గొప్ప వ్యక్తి సమ్మయ్య అన్నారు. భూ పోరాటాలు, ప్రజా పోరాటాలలో తన వంతు పాత్ర పోషించి తనకంటూ పేరు సంపాదించుకొని, అనేక ఉద్యమాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి సమ్మయ్య అన్నారు. అమీనాపురం ప్రాంతంలో సిపిఐ ఉద్యమ నిర్మాణంలో ప్రధాన పాత్ర నద్దునూరి సమ్మయ్యదే అని చెప్పక తప్పదన్నారు. సమ్మయ్య ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళు లన్నారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు వెల్పుగొండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు కొమురయ్య, వెల్పుగోండ ఏలీయా లు మాట్లాడుతూ అమీనాపురం ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ స్థలం అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసిన వ్యక్తి సమ్మయ్య అని, సమ్మయ్య పోరాటం నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి, గ్రామ పెద్దలు వెల్పుగోండ ఆనంద్, జన్ను కట్టయ్య, దండు కొమురయ్య, దండు సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్పుగోండ ఏలీయా, కట్కూరి ప్రేమ్ కుమార్, జన్ను శ్రీను, దండు బాబు, జన్ను చంటి, ముల్లి శివ, సమ్మయ్య భార్య నద్దునూరి వెంకటమ్మ, కుమారుడు నద్దునూరి సారంగం, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జలదుర్గం పరిధిలో నేడు విద్యుత్ నిలిపివేత

పల్లె వెలుగు -ప్యాపిలి

33/11 కేవీ జలదుర్గం బుగ్గ ఫీడర్ పరిధిలో అత్యవసర నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం 10-04-2026 విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ఏఈ వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు.ఉదయం 08:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:30 గంటల వరకు సుమారు 5 గంటలు విద్యుత్ నిలిపివేయబడుతుందన్నారు.రైతులకు ఇచ్చే త్రీ-ఫేస్ కరెంట్ సరఫరాలో మార్పులు చేయడం జరిగింది. రేపు సాగునీటి కరెంట్ తెల్లవారుజామున 05:00 నుంచి ఉదయం 09:00 వరకు 4 గంటలు వరకు మధ్యాహ్నం 01:30 నుంచి సాయంత్రం 06:30 వరకు 5 గంటల వరకు,విద్యుత్ లైన్ల నిర్వహణ పనులకు వినియోగదారులు, రైతులు సహకరించలన్నారు. పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందన్నారు.

# ముందస్తు పన్ను చెల్లింపులకు రాయితీలు

మున్సిపల్ కమిషనర్ బి శేషన్న.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పురపాలక సంఘం పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను ముందస్తుగా చెల్లించే పౌరులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి శేషన్న తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 30, 2026 లోపు అడ్వాన్స్ పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే పాత బకాయిలను ఏకమొత్తంగా చెల్లించే వారికి యాభై శాతం వడ్డీ మాఫీ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పన్నుల వసూళ్లను సులభతరం చేసేందుకు పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఈ కౌంటర్లు పని చేస్తాయని వెల్లడించారు. అలాగే ఆన్లైన్ ద్వారా అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్ మరియు వాట్సాప్ ఈ గవర్నెన్స్ సేవల ద్వారా కూడా పన్నులు చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. వాట్సాప్ ఈ గవర్నెన్స్ సేవల కోసం 9552300009 నంబర్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం పన్నులు సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని కమిషనర్ తెలిపారు. పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

# పి.ఆర్.సి తోపాటు పెండింగ్ లో ఉన్న డి.ఏలు వెంటనే ప్రకటించాలి

టిపిటిఎఫ్ (మండల అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.

కేసముద్రం, ఏప్రిల్ 09



ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న అన్ని డి.ఏ లను వెంటనే ప్రకటించాలని, మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పీఆర్సీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ మారుతున్న జీవన ప్రమాణాలను, ధరలను, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక డీ.ఏను, ఐదు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సిని ప్రకటిస్తుంది, కానీ ఆర్థిక మాంద్యాన్ని సాకుగా చూపించి ఏళ్లు గడిచినా పి.ఆర్.సి, డి.ఏ లను ఇంకా ఆలస్యం చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని, తక్షణమే వీటి అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు 30-35 సంవత్సరాలు విద్యార్థులకు సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు రిటైర్ అయిన రోజే గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ మొదలైన అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిగా చెల్లించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బెనిఫిట్స్ ని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కోసం ఇటీవలే ప్రభుత్వం ప్రారంభించిన హెల్త్ కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని, వాటి వినియోగంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, ఏ కార్పొరేట్ ఆస్పత్రిలో అయినా అన్ని రకాల నగదు రహిత వైద్యం అందేలా రూపొందించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రత, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నా, వారి జీవితాలను అగమ్యగోచరం చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా కార్యదర్శి చీకటి వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్, అంజన్న, కార్యదర్శులు ఊట్కూరు ప్రణయ్ కుమార్, వీసం నర్సయ్య, మోహనకృష్ణ, బొల్లెద్దు చందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.శ్రీనివాస్ అకాడమిక్ సెల్ కన్వీనర్ జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం పై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ




**దొర్నిపాడు ఏప్రిల్ 9 పల్లెవెలుగు న్యూస్**

మండలం లోని వ్యవసాయ సిబ్బందికి గురువారం మండల వ్యవసాయ అధికారిని ప్రమీల అధ్యక్షతన ప్రీ మాన్సూన్ డ్రై సోనింగ్ పై మండల వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవీణూ కిట్ లో తీగ జాతి,ఆకుకూరలు,కూరగాయలు,దుంప జాతి మరియు నవ ధాన్యాలకు సంబంధించిన 30 రకాల జీవ వైవిధ్య విత్తనాలు 16 కిలోలు ఉంటాయి.వీటిని విత్తుకున్న 40 నుంచి 45 రోజులలో భూమిలో కలియదున్నుట వలన భూమిలో నత్రజని , జీవ కర్బనం మరియు ఇతర భూ పోషకాలు పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుట వలన ఎల్ నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ వారు తెలిపారు కావున రైతులు సరైన పంటలు ఎంచుకుని ముందు జాగ్రత్తలు పాటించుట వలన పంటలను నీటి ఎద్దడికి గురి అవకుండా కాపాడవచ్చు అని మండల వ్యవసాయ అధికారి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమ్యూనిటీ మ్యానేజ్డ్ నాచురల్ ఫార్మింగ్ (ఫ్రూజచీఫీ) కో ఆర్డినేటర్ సుబ్బారాయుడు గారు , వ్యవసాయ సిబ్బంది మరియు ఫ్రూజచీఫీ సిబ్బంది పాల్గొన్నారు.

# యారసాల సమీపంలో ఘనంగా శ్రీ ప్రసన్న బండ్లమాంబ, రాజమాత దేవి బ్రహ్మోత్సవాలు

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 9 (పల్లె వెలుగు)**



పోరుమామిళ్ల మండలం యారసాల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, శ్రీ ప్రసన్న బండ్లమాంబ రాజమాత దేవి బ్రహ్మోత్సవాలు ఈనెల 5 నుండి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. 15వ తేదీ వరకు దర్శన అవకాశం ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రాజమాత దేవి ఈనెల 15వ తేదీ వరకు ఆలయ ఆవరణలోనే ఉంటారని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందాలని కోరారు. భక్తుల నమ్మకం.. సేవా కార్యక్రమాలు. గతంలో 2018 ఫిబ్రవరి 19న ఆలయానికి భూమి పూజ చేసి నిర్మాణం చేపట్టామని నాగార్జున రెడ్డి వివరించారు. పోతిరెడ్డి కృష్ణమ్మ అమ్మవారికి ఉత్సవ విగ్రహాలను బహూకరించారు. ప్రతి ఏటా ఇక్కడ జరిగే ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివస్తారని, సంతాన ప్రాప్తి కోసం, ఉద్యోగ అవకాశాల కోసం మరియు తమ సమస్యలు తొలగిపోవాలని భక్తులు అమ్మవారిని వేడుకుంటారని పేర్కొన్నారు. విస్తరిస్తున్న ఆశ్రమాలు ప్రకాశం జిల్లాకు చెందిన సధర్మ సాధన నిలయం అనుబంధ సంస్థగా ఈ ఆలయం వెలసింది. బెంగళూరు నగరంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అమ్మవారి గుడి, ఆశ్రమాలు నిర్మించినట్లు ఆయన తెలిపారు. భక్తుల మనోభీష్టాలను నెరవేరుస్తూ ఇక్కడ నిరంతరం పూజా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# భూగర్భ జలాలు పెంపునకు చర్యలు -తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి





**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 9 పల్లె వెలుగు**

మండలంలోని ఆర్ కృష్ణాపురం బాచుపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తాసిల్దారు జ్యోతి రత్నకుమారి తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లి గ్రామంలో ఎర్రకుంట పాములేటి కుంట పోతురాజు చెరువును ఆమె పరిశీలించారు . కాలువల్లో చెరువులో పూడికతీత పనుల గురించి ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. జలాలను నిల్వ ఉంచేలా చేయాల్సిన పనులపై అధికారులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ కృష్ణాపురం బాచేపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు తక్కువగా ఉండడంతో భూగర్భ జలాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. అనంతరం బాచేపల్లి కృష్ణాపురం సచివాలయాలను తనిఖీ చేశారు. టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ఉపాధి హామీ సిబ్బంది ఇరిగేషన్ అధికారులు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, చెరువుల పునరుద్ధరణ తో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం





**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరీ**

**కోసిగి, ఏప్రిల్ 09 (పల్లెవెలుగు):**

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, చెరువుల పునరుద్ధరణతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గురువారం జలధార – నీటి భద్రత కార్యక్రమంలో భాగంగా కోసిగి మండలం డి.బెలగల్ గ్రామంలోని చెక్ డ్యామ్‌ను, నాగమ్మ చెరువును జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డి.బెలగల్ గ్రామంలోని చెక్ డ్యామ్‌ను, నాగమ్మ చెరువులను నీటితో నింపేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. వాగులు, వంకలలో ఉన్న అడ్డంకులు తొలగించి చెరువుల్లో నీరు చేరేలా చూడాలన్నారు. తద్వారా భూగర్భ జల మట్టం పెంపుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా కెనాల్ లలో ఉన్న నీరు, ఎల్ ఎల్ సీ, చెరువులకు అనుసంధానం తదితర వివరాలను పరిశీలించి నీటి నిల్వ సామర్థ్యం వంద శాతం పెంచేలా యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నారు. ఫీడర్ కెనాల్స్ పరిస్థితి, వాటి సామర్థ్యం, జంగిల్ క్లియరెన్స్, బండ్స్ రిపేర్ వంటి అంశాలపై కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో చర్చించి, మరమ్మతుల కోసం ఎస్టిమేట్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కోసిగి మండలంలోని చెరువులు, కుంటలు చాలా కాలంగా ఎండిపోయి లేదా పూడిక పేరుకుపోయి ఉన్నాయన్నారు. మిగతా మండలాలతో పోలిస్తే కోసిగి లో భూగర్భ జల మట్టం 29 మీటర్ల లోతులో ఉందన్నారు. పక్కనే ఉన్న పెద్దకడబూరులో ఇది కేవలం 2 మీటర్లే ఉందన్నారు. జిల్లా సగటు 6.6 మీటర్లుగా ఉంటే, దాన్ని 4 మీటర్ల లోపుకు తీసుకురావడమే లక్ష్యం అన్నారు. డ్వామా, ఇరిగేషన్, అగ్రికల్చర్ మరియు పంచాయతీ రాజ్ విభాగాల సమన్వయంతో యాక్షన్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం కింద పనులను సరైన ప్రదేశాల్లో చేపట్టి భూగర్భ జలాలను పెంచడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో 246 వీ× ట్యాంకులు ఉన్నాయని, అదృష్టవశాత్తూ ఈసారి వర్షాల వల్ల సుమారు 75 శాతం కంటే ఎక్కువ నిండాయన్నారు. కేవలం వర్షాలపైనే ఆధారపడకుండా, వాగులు వంకలు క్లియర్ చేసి చిన్న చిన్న కుంటలను కూడా నింపగలిగితే, జిల్లాలో సాగు కోసం ఆధారపడిన బోరు బావులన్నీ తిరిగి పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి మొదట గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ చేయడంపై దృష్టి పెట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, కోసిగి తహసిల్దార్ వేణుగోపాల్ శర్మ,ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధి డి. బెలగల్ గ్రామంలో కోసిగి సర్కిల్ సిఐ & కోసిగి స్టేషన్ యస్ఐ గారి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం





**కోసిగి, ఏప్రిల్ -09 పల్లె వెలుగు**

మండల పరిధి డి. బెలగల్ గ్రామంలో కోసిగి సర్కిల్ సిఐ & కోసిగి స్టేషన్ యస్ఐ గారి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీలలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానాలు విధించబడినవి, ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించబడింది. హెల్మెట్ ధరించడం, అతివేగంగా వాహనం నడపకూడదు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదు, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి అని సూచించబడింది. అదేవిధంగా వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలు వెంట తీసుకెళ్లాలని, పోలీస్ తనిఖీలకు సహకరించాలని కోరడమైనది. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని కోసిగి పోలీసులు తెలియజేశారు.



# వాటర్ ట్యాంక్ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మెదక్ కొల్చారం ఏప్రిల్ 9 పల్లె వెలుగు**

కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం. రాంపూర్ ఇంద్రనగర్ కాలనీ సమీపంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. పక్కనే ఉన్న 373 సర్వేనెంబర్ లో ఓ కబ్జాదారుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును చుట్టూ ఉన్న భూమిని కబ్జా చేశారు దీనిపై పలుమార్లు రైతుకు తెలిపిన పట్టించుకోకపోవడంతో గురువారం సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ ఉపసర్పంచ్ శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి తాసిల్దార్. శ్రీనివాస్ చారికి మెమొరాండం సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు ఇబ్బందులు ఉండడం వల్ల ఆ ట్యాంకులోకి నీళ్లు సరఫరా చేసి ప్రజల దాహార్తి తీరుస్తానని సర్పంచ్ తెలిపారు కబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి. కృష్ణ ప్రశాంత్ గురు ప్రసాద్ శ్రీనివాస్ నాగరాజు కృష్ణ తో పాటు ఉన్నారు.



# ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకుడు జీవన్ రెడ్డి : కేటీఆర్

**పల్లె వెలుగు ఏప్రిల్ 9**

కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్ధాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. (ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్ధాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు..కాంగ్రెస్‌లోనే కొనసాగారు. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం



గులాబీమయంగా మారింది.కాంగ్రెస్‌లోనే కొనసాగారు. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# పోషణ్ పక్వాడా పోస్టర్స్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 09**





నందవరం మండలంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం పోస్టర్స్ ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సరైన పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు.ముఖ్యంగా మొదటి ఆరు సంవత్సరాలు పిల్లల మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు మరియు బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలకు సమతుల ఆహారం,శుభ్రత, వ్యాయామం అవసరమని వివరించారు.అనంతరం సిడిపిఓ సఫర్నిసా బేగం మాట్లాడుతూ మహిళభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఎమ్మిగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎమ్మిగనూరు, నందవరం,గోనెగండ్ల మండలాలలో ఏప్రిల్ 9 వతేది నుండి 23 వతేది వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.15 రోజులు జరిగే పోషణ్ పక్వాడ కార్యక్రమాలలో గర్భిణీ బాలింతల పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలు సమగ్రంగా అందించాలని బిడ్డ పుట్టినప్పటి నుంచి 2 సంవత్సరాలు వచ్చేలోపు బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి 80% జరుగుతుందని ఈ వయస్సులో పిల్లలయొక్క పోషణ సంరక్షణ అనేది ముఖ్యం కాబట్టి ఈ వయస్సులో పిల్లలకు మొబైల్స్ కీ దూరంగా ఉంచాలని, అట్లాగే ప్రాసెసింగ్ ఫుడ్స్ కీ ,రెడీ టు కుక్, ఆహారపదార్థాల వినియోగన్ని పూర్తిగా తగ్గించి సహజమైన మరియు పోషక విలువలు గల ఆహారపదార్థాలను ఇంట్లోనే తయారు చేసి ఇవ్వాలని బయటి ఆహార పదార్థాలలో అధిక సోడియం,స్టెబ్లీజర్ చేసిన ఆహారపదార్థాలు,కుర్ కురెలు,చిప్స్ , మ్యాగీ లు జంక్ ఫుడ్స్ ఇవ్వడం పిల్లలకు హానికరం ఇవ్వాలని చెప్పడం జరుగుతుందని అన్నారు.ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాల్లో పురుషుల భాగస్వామ్యం కావాలని పిల్లల సమగ్ర అభివృద్ధి అనేది జరగాలంటే తల్లి,తండ్రి ఇద్దరీ బాధ్యత ఉంది.

# బిజెపి జెండా ఏర్పాటు పనులను పరిశీలించిన విట్టా కిష్టప్ప

**15 తేదీనా బిజెపి జెండా ఆవిష్కరణ**







**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 9**

నందవరం మండలం కేంద్రమైన నందవరం లో బిజెపి జెండా ఏర్పాటు పనులను స్థానిక నాయకులు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయి,లలిత్ జైన్,దయ సాగర్ లతో కలిసి విట్టా కిష్టప్ప పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డుకోగా రాష్ట్ర కమిటీ కి ఫిర్యాదు చేయాగ వారు కలుగచేసుకొని జెండా ఎక్కడైతే ఏర్పాటు చేయాలనుకున్నారో అక్కడే అనుమతులు వస్తాయి అని చొప్పారని అది నేడు రూపం దాల్చిందని అందులో భాగంగా ఈ నెల 15 నా రాష్ట్ర నాయకులు మధ్య పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు రాజశేఖర్ స్వామి,బి ఎల్ నారాయణ,కోటేకల్ ఉరుకుంద,రామన్న గౌడ్,శివ,తిమప్ప,పద్మావతి,కల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత



**కోసిగి, ఏప్రిల్ - 09 (పల్లెవెలుగు):**

మండల పరిధి డి. బెలగల్ గ్రామం రైతు సేవా కేంద్రం లో జలధారజల హారతి కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత గురించి, చెరువుల్లో పూడిక తీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భజలాలను పెంచడం తదితర అంశాలపై గ్రామ ప్రజలు, సాగు నీటి సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు.?

# సమ్మెకు దిగిన ఆర్టిసన్ కార్మికులు



**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 9:**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఆర్టిసన్, అన్‌మ్యాన్డ్, వాచ్‌మెన్, పీస్‌రేట్, ఎస్‌పీఎం, బిల్లింగ్ కార్మికులు బుధవా రం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. తెలంగాణ వి ద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిూస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాలలోని విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయం ఎదుట జిల్లాలోని దాదాపు 300 మంది ఆర్టిసన్, ఇతర విభాగాల్లో పనిచేసే కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఆర్టిసన్, అన్‌మ్యాన్డ్, వాచ్‌మెన్, పీస్‌రేట్, ఎస్‌పీఎం, బిల్లింగ్ కార్మికులు బుధవా రం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. తెలంగాణ వి ద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిూస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాలలోని విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయం ఎదుట జిల్లాలోని దాదాపు 300 మంది ఆర్టిసన్, ఇతర విభాగాల్లో పనిచేసే కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.పీస్‌రేట్ కార్మికులను జీవో నం 11 ప్రకారం వేతనాలు అందించాలని, 2016 కంటే ముందు నుంచి పనిచేస్తున్న వారిలో అర్హతలను బట్టి ఆర్టిసన్‌లుగా గుర్తించాలని, 2026 వేతన సవరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పల్లె వెలుగు

శుక్రవారం 10/04/2026

# పాత కక్షల సెగ: ఇంటర్ విద్యార్థి దారుణ హత్య

**పెళ్లిలో మొదలైన గొడవ.. ప్రాణం తీసేవరకు వెళ్ళింది**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

